ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తృణమూల స్థాయిలో మార్పు తెచ్చేందుకు నీతీ ఆయోగ్ ప్రముఖ విద్యా పరిశోధనా సంస్థలతో సమన్వయంతో పని చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు.
2. పునర్వినియోగ ఇంధన రంగంలో గత రెండేళ్లలో 7 లక్షల కోట్ల రూపాయల దేశీయ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయని కేంద్ర నూతన, పునర్వినియోగ ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
3. ఇటీవల ఆసియ పారా గేమ్స్ లో భారత క్రీడాకారులు అత్యధిక పతకాలు గెలుచుకోవడం మన దేశం క్రీడా రంగంలో ఎన్నదగిన శక్తి అని రుజువు చేసిందని ప్రధానమంత్రి అన్నారు.
4. కల్హణుడి 'రాజతరంగిణి', మహాభారతం, కౌటిల్యుడి అర్థ శాస్త్రం కు UNESCO Memory of the World Regional Register మేధో వారసత్వ గుర్తింపు లభించింది.

PM MODI NITI AAYOG

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నీతి ఆయోగ్ కొత్త నాయకత్వ బృందంతో సమావేశమయ్యారు. భారతదేశ సుదీర్ఘకాల అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తూనే, ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి మార్పునిచ్చే ఆలోచనలను రూపొందించాలని ఆయన వారికి సూచించారు. రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో, క్షేత్రస్థాయిలో మార్పును తేవడానికి ప్రముఖ పరిశోధన, విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. అలాగే, ఆకాంక్షాత్మక

జిల్లాలు, ఆకాంక్షాత్మక బ్లాకులు వెనుకబడిన వర్గాలపై ప్రత్యేక దృష్టిని కొనసాగించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయాలని ప్రభుత్వ నిపుణుల సంఘమైన నీతి ఆయోగ్‌ను ప్రధానమంత్రి ఆదేశించారు. అధికారుల సమాచారం ప్రకారం, ఉపాధి కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తయారీ, సాంకేతిక రంగాలలో దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల మధ్య ప్రభుత్వం 2027-28 బడ్జెట్ ప్రాధాన్యతలను సిద్ధం చేస్తున్న తరుణంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అశోక్ లాహిరి, సీఈఓ అనురాగ్ జైన్ సభ్యులు రాజీవ్ గౌబా, ఆర్. బాలసుబ్రమణ్యం, జోరం అనియ, కే.వి. రాజు, ఎం. శ్రీనివాస్, గోబర్ధన్ దాస్, అభయ్ కరందీకర్ పాల్గొన్నారు.

NSD

REV. INDIA-GREEN ENERGY SECTOR

2030 నాటికి 190 గిగావాట్ల శిలాజేతర ఇంధన విద్యుత్ సామర్థ్యాన్ని జోడించడానికి నిర్దేశించుకున్న 220 బిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యాన్ని భారతదేశం మించిపోతుందని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. 'భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ (BRE) సమిట్ 2026' ముగింపు సందర్భంగా విలేకరులతో మాట్లాడిన కేంద్ర మంత్రి, గత రెండేళ్లలో దేశీయ నిధులు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో కలిపి మొత్తం 7 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పునరుత్పాదక ఇంధన రంగానికి తరలివచ్చాయని చెప్పారు. ఈ వేగం ఇలాగే కొనసాగుతుందని, నిర్ణీత సమయానికే భారతదేశం 500 గిగావాట్ల లక్ష్యాన్ని చేరుకుంటుందని శ్రీ జోషి ధీమా వ్యక్తం చేశారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మరొక 300 గిగావాట్లను జోడించేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో శిలాజేతర ఇంధనాల ద్వారా స్థాపిత విద్యుత్ సామర్థ్యం 310 గిగావాట్లుగా ఉందని, 2030 నాటికి 500 గిగావాట్లకు చేరుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. మరోవైపు, సోలార్ మోడ్యూల్ వ్యర్థాల రీసైక్లింగ్ కోసం ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తోందని నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ

శాఖ కార్యదర్శి సంతోష్ కుమార్ సారంగి వెల్లడించారు. ఈ సమిట్‌ను 2026 నవంబర్ 2న ప్రధానమంత్రి ప్రారంభించారు.

NSD

REV. EVE. SHAH HARYANA VISIT

1857 స్వాతంత్ర్య సంగ్రామం నుండి దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు అత్యున్నత త్యాగాలు చేసిన అమరవీరులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు నిన్న అంబాలాలోని గాంధీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, దేవి అంబ నిలయమైన అంబాలా పుణ్యభూమికి శ్రద్ధాంజలి ఘటించిన షా, 1857 విప్లవ స్ఫూర్తి దేశవ్యాప్తంగా పౌరుల హృదయాల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిందని వ్యాఖ్యానించారు. బ్రిటిష్ అనుకూల, వామపక్ష భావజాలం ఉన్న చరిత్రకారులు 1857 స్వాతంత్ర్య పోరాటాన్ని కేవలం ఒక "తిరుగుబాటు"గా మాత్రమే చిత్రీకరించారని హోంమంత్రి పేర్కొన్నారు. భారతమాత బిడ్డలమైన మనందరికీ 1857 విప్లవం కేవలం తిరుగుబాటు కాదని, అది నిజమైన స్వాతంత్ర్య సంగ్రామమని సరైన రీతిలో స్పష్టం చేసిన వీర్ సావర్కర్ యొక్క అమూల్యమైన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

NSD

RAIL MINISTRY - VANDE MATARAM

భారత జాతీయ గేయం 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుకల ముగింపు సందర్భంగా రైల్వే మంత్రిత్వ శాఖ నిన్న న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో నాలుగో విడత సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ ఐక్యత, దేశభక్తి జాతీయ గేయంతో ముడిపడి ఉన్న భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేలా ఏడాది పొడవునా ఈ వేడుకలను నాలుగు విడతలుగా నిర్వహించారు. నాలుగో విడత వేడుకల్లో భాగంగా సమూహ గానం (మాస్ సింగింగ్), వ్యాసరచన పోటీలు, క్విజ్ తిరంగా ర్యాలీలను చేపట్టారు. గతేడాది నవంబర్ 7వ తేదీన వందేమాతరం సమూహ గానంతో మొదటి విడత వేడుకలు ప్రారంభమయ్యాయి. రెండో విడతలో భాగంగా ఈ ఏడాది జనవరి 22న రైల్వే బోర్డులో

"వందేమాతరం: భారత విభిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తి" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించగా, మూడో విడతలో ఆగస్టు 10న వందేమాతరం 150 ఏళ్ల ప్రయాణంపై క్విజ్ పోటీని నిర్వహించారు.

NSD

FUR REV. PM-ASIAN PARA GAMES CONTINGENT

జపాన్‌లోని ఐచి-నాగోయాలో ఇటీవలే ముగిసిన ఆసియా పారా గేమ్స్‌లో పారా-అథ్లెట్లు సాధించిన అసాధారణ ప్రదర్శన క్రీడా ప్రపంచంలో భారత్ ఒక గొప్ప శక్తిగా ఎదుగుతోందని నిరూపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ సాయంత్రం న్యూఢిల్లీలో భారత క్రీడా బృందంతో ముఖాముఖిగా మాట్లాడిన శ్రీ మోదీ, మన అథ్లెట్లు కేవలం పతకాలే కాకుండా కోట్లాది మంది దేశప్రజల హృదయాలను కూడా గెలుచుకున్నారని అన్నారు. కేవలం పట్టుదల, ధైర్యం తోడైతేనే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని పారా-అథ్లెట్లందరూ మరోసారి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. 2010 ఆసియా పారా గేమ్స్‌లో భారత్ కేవలం ఒక స్వర్ణం, మొత్తం 14 పతకాలు మాత్రమే సాధించిందని, కానీ ఈసారి భారత అథ్లెట్లు ఏకంగా 114 పతకాలతో తిరిగి వచ్చారని మోదీ గుర్తుచేశారు. 14 పతకాల నుండి 114 పతకాలకు చేరుకున్న ఈ ప్రయాణం మన క్రీడాకారుల కఠిన శ్రమకు నిదర్శనమని ప్రధానమంత్రి అన్నారు.

S/B – PM MODI

పతకాల సంఖ్యలో వచ్చిన ఈ అద్భుతమైన పెరుగుదల దేశీయ క్రీడాకారుల అపారమైన నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని తెలియజేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఈ ఏడాది భారత్ 30 స్వర్ణ పతకాలు, 5 ప్రపంచ రికార్డులు, 9 ఆసియా రికార్డులు సాధించడమే కాకుండా, 4 విభాగాల్లో క్లీన్ స్వీప్ చేస్తూ మూడూ పతకాలను భారతీయులే గెలుచుకున్నారని తెలిపారు. ఆసియా పారా గేమ్స్‌లో తొలిసారిగా అడుగుపెట్టిన 61 మంది అథ్లెట్లలో 36 మంది పతకాలతో స్వదేశానికి తిరిగి రావడం విశేషమన్నారు. ప్రభుత్వం 'ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్' పథకానికి ఆమోదం తెలిపినందున, భారతదేశ

లేదా విదేశీ క్రీడాకారులు మైదానంలోకి దిగినప్పుడు, వారు ఉపయోగించే క్రీడా పరికరాలు, దుస్తులు షర్టులైనా, బూట్లైనా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులుగానే ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానమంత్రి దేశ క్రీడా రంగానికి ఒక స్పష్టమైన, సమగ్రమైన దార్శనికతను అందించడం వల్లే ఈ రంగం ఇంతగా పురోగమిస్తోందని క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

NSD

JITENDRA SINGH-DLC 5

5వ జాతీయ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (DLC) ప్రచారాన్ని న్యూఢిల్లీలో ఈ రోజు కార్మిక, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించనున్నారు. పెన్షన్ పెన్షనర్ల సంక్షేమ శాఖ నిర్వహించే ఈ నెల రోజుల సుదీర్ఘ ప్రచారం ఈ నెల 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. పెన్షనర్లకు జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా Face Authentication వంటి డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్ల సమర్పణను మరింత సులభంగా, వేగవంతంగా సౌకర్యవంతంగా మార్చడమే ఈ చొరవ ముఖ్య ఉద్దేశమని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రచారాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, UIDAI, పెన్షనర్ల సంక్షేమ సంఘాలు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు, విభాగాల సహకారంతో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా 80 ఏళ్లు పైబడిన సూపర్-సీనియర్ పెన్షనర్లు, మహిళా పెన్షనర్లు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

MSME-MOUs

పీఎం విశ్వకర్మ పథకం కింద నమోదు చేసుకున్న అర్హులైన గిరిజన చేతివృత్తుల కళాకారులకు మార్కెటింగ్ సౌకర్యాలను బలోపేతం చేసేందుకు సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల (MSME) మంత్రిత్వ శాఖ, భారత గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య (ట్రైఫెడ్ - TRIFED) తో ఒక అవగాహన ఒప్పందం (MoU) పై సంతకం చేసింది. MSME

మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రజనీష్ ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజా మురుగన్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. MSME మంత్రిత్వ శాఖ యొక్క పీఎం విశ్వకర్మ కార్యాచరణను, ట్రైఫెడ్‌కు చెందిన 'ట్రైబ్స్ ఇండియా' మార్కెట్‌ప్లేస్ రిటైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తూ ఈ భాగస్వామ్యం ఏర్పడిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం, పీఎం విశ్వకర్మ పథకం కింద నమోదైన గిరిజన కళాకారులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, ప్రచారం విక్రయాలను సులభతరం చేసేందుకు మంత్రిత్వ శాఖ ట్రైఫెడ్ కలిసి పనిచేస్తాయి. మరోకవైపు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి, యువతకు ఉపాధి స్వయం ఉపాధి అవకాశాలను పెంచడానికి శామ్‌సంగ్ ఇండియా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కూడా MSME మంత్రిత్వ శాఖ ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ అవగాహన ఒప్పందం ప్రారంభంలో మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది దేశవ్యాప్తంగా ఉన్న 15 MSME టెక్నాలజీ సెంటర్లలో (TCs) నిర్వహించబడుతుంది.

NSD

UNESCO- THREE WORKS

యునెస్కో కు చెందిన 'మెమరీ ఆఫ్ ది వరల్డ్ రీజినల్ రిజిస్టర్ ఫర్ ఆసియా అండ్ ది పసిఫిక్' జాబితాలో భారతదేశానికి చెందిన మూడు అత్యున్నత సాహిత్య, మేధోపరమైన వారసత్వ గ్రంథాలైన కల్హణుడి 'రాజతరంగిణి', 'మహాభారతం' కౌటిల్యుడి 'అర్థశాస్త్రం' కు స్థానం గౌరవ లభించింది. ఇండోనేషియాలోని జకార్తాలో జరిగిన ఈ రిజిస్టర్ 11వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ గుర్తింపుతో ఆసియా-పసిఫిక్ ప్రాంతీయ రిజిస్టర్‌లో భారతదేశానికి చెందిన మొత్తం నమోదుల (ఇన్‌స్క్రిప్షన్ల) సంఖ్య ఆరుకు చేరింది. ఈ మూడు గ్రంథాలు భారతదేశ జ్ఞాన సంప్రదాయాల్లోని విభిన్న అంశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. 'రాజతరంగిణి' కాశ్మీర్ యొక్క చారిత్రక వృత్తాంతాన్ని తెలియజేస్తుండగా, 'మహాభారతం' ధర్మం, కర్తవ్యం మానవ విలువలను వివరిస్తుంది, అలాగే 'అర్థశాస్త్రం' పరిపాలన, దౌత్యం రాజ్యనీతికి సంబంధించిన అంశాలను చర్చిస్తుంది. భారతదేశ నాగరికతా నిరంతరతకు, సుసంపన్నమైన జ్ఞాన

సంప్రదాయాలకు ప్రపంచానికి అది అందించిన సహకారానికి ఈ గుర్తింపు ఎంతో గర్వకారణం. ఈ మూడు గ్రంథాల నామినేషన్ పత్రాలను (దోసియర్స్) సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (IGNCA) మెంబర్ సెక్రటరీ డాక్టర్ సచ్చిదానంద్ జోషి ఈ విషయాన్ని వెల్లడించారు.

NSD

Prime Minister Narendra Modi met NITI Aayog's new leadership team and urged it to develop transformative ideas to improve the ease of living, particularly for marginalised communities, while advancing India's long-term development goals. During the two-hour meeting, Mr Modi stressed the need to collaborate with leading research and academic institutions and state governments to drive grassroots-level change. Prime Narendra Modi also directed the government's public policy think tank to maintain its focus on aspirational districts, aspirational blocks and disadvantaged communities, urging members to assess ground realities. According to officials, the discussions also covered employment generation, world-class infrastructure and strengthening domestic capabilities in manufacturing and technology-driven sectors. The meeting comes as the government prepares its priorities for the 2027-28 budget amid global uncertainties. NITI Aayog Vice Chairman Ashok Lahiri, CEO Anurag Jain and members Rajiv Gauba, R. Balasubramaniam, Joram Aniya, K.V. Raju, M. Srinivas, Gobardhan Das and Abhay Karandikar attended the meeting.

REV. INDIA-GREEN ENERGY SECTOR: Union Minister for New and Renewable Energy Pralhad Joshi said India expects to exceed its 220 billion dollar investment target for adding 190 GW of non-fossil fuel power capacity by 2030. Addressing the media at the conclusion of the Bharat Renewable Energy (BRE) Summit 2026, the Union Minister said that investments totalling 7 lakh crore rupees, including domestic funds and foreign direct investment, have flowed into the renewable energy sector over the past two years. Mr Joshi said the momentum would continue and India would meet the 500 GW target on schedule. He added that strategies are also being prepared to add another 300 GW as directed by Prime Minister Narendra Modi. He said that at present, the country's installed

power capacity from non-fossil fuels stands at 310 GW, and the Union government has fixed a target of reaching 500 GW by 2030. Meanwhile, Ministry of New and Renewable Energy Secretary, Santosh Kumar Sarangi said the government is preparing new guidelines for recycling solar module waste. The Summit was inaugurated by Prime Minister on 2nd November 2026.

FUR REV. PM-ASIAN PARA GAMES CONTINGENT: Prime Minister Narendra Modi has said that the outstanding performance of the Para-Athletes in the recently concluded Asian Para Games in Aichi Nagoya, Japan shows that India is emerging as a big power in world of sports. Interacting with the Indian contingent in New Delhi this evening, Mr Modi said, the athletes have not only won medals, but also won the hearts of millions of countrymen. He said, all the para-athletes have once again demonstrated that the highest flights are powered by sheer determination and courage. Mr Modi said, in the 2010 Para Asian Games, India had won just one Gold and total 14 medals. He said, this time the Indian athletes have returned with 114 medals. The Prime Minister said, this journey from 14 to 114 medals is the culmination of the hard work of athletes.

(BYTE : PM)

Prime Minister Modi highlighted that this meteoric rise in medals suggests the immense potential and talent of nation's athletes. He stated that this year, India had 30 Gold Medals, 5 World Records, 9 Asian Records and 4 events where Indians swept the entire podium. He noted that of the 61 athletes making their Asian Para Games debut, 36 came back home with medals. He pointed out that there are 34 medal winners among 56 women athletes. The Prime Minister said, the government has approved the Khelo India Sports Goods Manufacturing Scheme and now when any Indian or foreign player steps onto the field, their sports gear should also be Made in India and their clothes and shoes should also be Made in India.

JITENDRA SINGH-DLC 5: Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh will launch the 5th edition of Nationwide Digital Life Certificate (DLC) Campaign in New Delhi today. The month-long campaign organised by the Department of Pension and Pensioners' Welfare, will continue till 30th of this month across the country. The Ministry said that the initiative aims to make the submission of life certificates more accessible, convenient and hassle-free for pensioners

through digital technology, particularly face authentication using the Jeevan Pramaan app. The campaign is being conducted in collaboration with Public Sector Banks, India Post Payments Bank, UIDAI, Pensioners' Welfare Associations, and key Ministries and Departments. The Ministry said that special emphasis is on facilitating super-senior pensioners aged 80 years and above, women pensioners and those facing health-related difficulties. Doorstep and home-based services will also be facilitated for pensioners unable to visit campaign locations due to age or infirmity.

REV. EVE. SHAH HARYANA VISIT: Union Home Minister Amit Shah paid tribute to the martyrs who made the ultimate sacrifice from the freedom struggle of 1857 until the nation attained independence, while addressing a public meeting at Gandhi Maidan in Ambala today, Paying homage to Ambala-the land of Goddess Amba-Shri Shah remarked that the spark from the 1857 revolution ignited a yearning for freedom in the hearts of citizens across the entire country. The Home Minister noted that historians influenced by British-leaning and leftist ideologies had labeled the 1857 freedom struggle merely as a "rebellion." He recalled the profound words of Veer Savarkar, who rightly asserted that for all of us-the children of Mother India-the revolution of 1857 was not a mere rebellion, but a true struggle for independence. Shri Amit Shah commended the people of Haryana for their significant contributions-both during the fight for freedom and, in the present day, across diverse fields ranging from agriculture to sports. Earlier, Chief Minister Nayab Singh Saini welcomed the Union Home Minister, stating that a new chapter of history, valor, and national pride had been written today on the soil of Ambala.

RAIL MINISTRY - VANDE MATARAM: The Ministry of Railways organised a cultural programme at Rail Bhawan in New Delhi today marking the fourth phase of the year-long celebrations commemorating 150 years of Vande Mataram. The year-long celebrations were organised in four phases through a series of activities highlighting national unity, patriotism and India's rich cultural heritage associated with the National Song. The fourth phase celebrations included mass singing, essay competition, quiz and tiranga rally. The first phase commenced with a mass singing of Vande Mataram on 7th November last year. In the second phase, an essay competition on the theme "Vande Mataram: The Spirit of Unity in India's Diversity" was organised at Railway Board on 22nd January

this year followed by a quiz competition based on the 150-year journey of Vande Mataram in the third phase on 10th August.

UNESCO- THREE WORKS: Three major works of India's literary and intellectual heritage including Kalhana's Rajatarangini, the Mahabharata and Kautilya's Arthashastra have been included in UNESCO's Memory of the World Regional Register for Asia and the Pacific. The decision was taken at the 11th session of the register held in Jakarta, Indonesia. With this recognition, India's total number of inscriptions in the regional register has risen to six. The three works represent different aspects of India's knowledge traditions. Rajatarangini is a historical account of Kashmir, the Mahabharata explores Dharma, duty and human values, while Arthashastra deals with governance, diplomacy and statecraft.